క్లుప్తంగా

పీఆర్‌టీయూ టీఎస్ మండల కమిటీ ఎన్నిక


కొర్ర లోక్యానాయక్


దారం దామోదర్

దేవరకొండ : పీఆర్‌టీయూ–టీఎస్ దేవరకొండ మండల కమిటీని ఇటీవల ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కొర్ర లోక్యానాయక్, ప్రధాన కార్యదర్శిగా దారం దామోదర్ ఎన్నికైనట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారిని పీఆర్‌టీయూ–టీఎస్ నాయకులు అభినందించారు.

ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా

మిర్యాలగూడ : మండలంలోని జేత్యాతండాలో 35ఏళ్లుగా బీసీ కాలనీకి నడుస్తున్న బాటను కొందరు మూసివేయడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆ తండా వాసులు సోమవారం మిర్యాలగూడ ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. పిల్లలు పాఠశాలలకు వెళ్లాలన్నా ఇబ్బందులు పడుతున్నందున అధికారులు జోక్యం చేసుకోని బాటను కొనసాగించాలన్నారు.ఈ కార్యక్రమంలో పోతుగంటి కాశీ, వస్కుల సైదమ్మ, నాయకులు చిర్ర మల్లేష్, శ్రీను, నాగయ్య, నారాయణ తదితరులు ఉన్నారు.

ఎన్నికల వాగ్దానాలను అమలు చేయాలి

దేవరకొండ : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు పల్లా నర్సింహారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం దేవరకొండ మండలం గొట్టిముక్కల గ్రామంలో నిర్వహించిన సీపీఐ గ్రామశాఖ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కౌలు రైతుల సమస్యలు పరిష్కరించడంతో పాటు మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10వేలు వేతనం ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. పర్వతాలు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నాయకులు దేప సుదర్శన్‌రెడ్డి, నూనె రామస్వామి, రంగారెడ్డి, పుల్లయ్య, జగత్‌రెడ్డి, తదితరులున్నారు.

పీఆర్‌టీయూ మండల ప్రధాన కార్యదర్శిగా సైదిరెడ్డి



తిరుమలగిరి(నాగార్జునసాగర్): పీఆర్‌టీయూ మండల ప్రధాన కార్యదర్శిగా మండలంలోని అల్వాల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కూన్‌రెడ్డి సైదిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆ సంఘం సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సైదిరెడ్డి మాట్లాడుతూ సంఘం బలోపేతం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన మండల, జిల్లా, రాష్ట్ర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

మాజీ ఎంపీపీకి సన్మానం


మాజీ ఎంపీపీ జయమ్మను సన్మానిస్తున్న బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు

నిడమనూరు : నిడమనూరు మాజీ ఎంపీపీ బొల్లం జయమ్మను సోమవారం బీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఐదేళ్లుగా మండల అభివృద్ధికి కృషి చేసినందున సన్మానించినట్లు ఆ సంఘం నాయకులు పేర్కొన్నారు. అనంతరం మాజీ ఎంపీపీ జయమ్మ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య ఆశీస్సులతో ఎంపీపీ అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మండలి రవి, మాజీ మార్కెట్ చైర్మన్ జువ్వాజి వెంకటేశం, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి సర్నాట వెంకన్న, అర్వ అశోక్, సాయిబాబు, సైదులు, శ్రీనివాస్, రాములు, ఏడుకొండలు, గంగరాజు, సత్యనారాయణ, రాముడు, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన చట్టాలపై అవగాహన ఉండాలి

వేములపల్లి(మాడుగులపల్లి): నూతన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన ఉండాలని షీటీం ఎస్ఐ ఆర్.కోటేష్ అన్నారు. సోమవారం మిర్యాలగూడ సబ్ డివిజన్ షీ టీం ఆధ్వర్యంలో మండలంలోని కుక్కడం గ్రామ పరిధిలోని చింతలగూడెం గ్రామంలో ప్రజలకు నూతన చట్టాలపై, ఫోక్సో, సైబర్ నేరాల వంటి వాటిపై పోలీసు కళాబృందంతో అవగాహన కల్పించారు. మహిళలు దాడులకు గురైనా, ఆపదలో ఉన్నా వెంటనే డయల్ 100కు ఫోన్ చేసినట్లయితే పోలీసులు వెంటనే స్పందించి రక్షించేందుకు చర్యలు తీసుకుంటారన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నియమాలను పాటించి తమ గమ్యస్థానాలను సురక్షితంగా చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు భిక్షం, షరీఫ్, తబిత, ప్రభాకర్, పోలీసు కళాబృందం పాల్గొన్నారు.

చిన్నారులను అంగన్‌వాడీలో చేర్పించాలి


మిర్యాలగూడ టౌన్ : ఈదులగూడెంలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు


త్రిపురారంలో..


వేములపల్లి : సల్కునూరులో..


కొండమల్లేపల్లి : గుడితండాలో..


చింతపల్లి : గడియగౌరారంలో..

మిర్యాలగూడ టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సోమవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీనగర్, ఈదులగూడెంలో, జంకుతండాలో 'అమ్మ మాట–అంగన్‌వాడీ బాట' అనే కార్యక్రమం నిర్వహించారు. గాంధీనగర్ లో అవగాహన కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పి.రేవతి పాల్గొని మాట్లాడారు. అ ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ప్రమీల, నిర్మల, అంగన్‌వాడీ టీచర్లు బొందు పార్వతి, రామాంజమ్మ, రజిత, లలిత, ఆశా వర్కర్లు నవ్యలతో పాటు ఉమ, ఉష, కృష్ణవేణి అంగన్‌వాడీ టీచర్ బైరెడ్డి రాణి, పాఠశాల ఉపాధ్యాయులు జాన్‌రెడ్డిలతో పాటు తల్లులు, ఆశా వర్కర్లు, పిల్లలు తదితరులున్నారు.

అడవిదేవులపల్లి : మండలంలోని పలు గ్రామాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సోమవారం 'అమ్మ మాట–అంగన్‌వాడీ బాట' కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడవిదేవులపల్లి అంగన్‌వాడీ టీచర్లు శోభారాణి, రమాదేవి, మణెమ్మ, రేణుక, బాల్నేపల్లి గ్రామ అంగన్వాడీ టీచర్లు లలిత, కుమారీ తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

వేములపల్లి : అంగన్‌వాడి కేంద్రాల్లో ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలని అంగన్‌వాడీ టీచర్ జ్యోతి అన్నారు. సోమవారం మండలంలోని సల్కునూరు గ్రామంలో 'అమ్మ మాట– అంగన్‌వాడీ' బాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొండయ్య, ఉపాధ్యాయులు నగేష్‌నాయక్, సైదిరెడ్డి, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : రెండున్నరేళ్లు నిండిన దగ్గరి నుంచి ఐదేళ్ల వయస్సు పిల్లలందరినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని నందికొండ హిల్‌కాలనీలోని 4వ అంగన్‌వాడీ కేంద్రం నిర్వాహకులు పిల్లలు, వారి తల్లులతో ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు అందించే సేవల గురించి తెలియజేస్తూ నినాదాలు చేస్తూ రాలీలు తీశారు ఈ కార్యక్రమంలో శారదాదేవి, సుజాత పాల్గొన్నారు.

చింతపల్లి : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గడియగౌరారం గ్రామంలో సోమవారం అమ్మ మాట అంగన్‌వాడీ బాట కార్యక్రమం, సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. సూపర్‌వైజర్లు సుగుణ, అంజమ్మ, ఉపాధ్యాయులు పద్మ, లక్ష్మి, వీణ, అంజలి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : మండల పరిధిలోని గుడితండా గ్రామపంచాయతీలో సోమవారం అంగన్‌వాడీ కేంద్రంలో అమ్మ మాట అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని ప్రత్యేక అధికారి సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగేష్, అంగన్‌వాడి టీచర్ ఎస్.విజయ, బాజు, రజిత తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం : గర్భిణులు, బాలింతలు గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అంగన్‌వాడీ సూపర్ వైజర్ ఫరిదా బేగం అన్నారు. సోమవారం దారమరచర్ల అంగన్ వాడీ ప్రాజెక్ట్ పరిధిలో త్రిపురారం అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో అమ్మమాట అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెండున్నరేళ్లలోపు చిన్నారులను అంగన్ వాడీ కేంద్రాల్లో చేర్పించాలని అంగన్ వాడీ సిబ్బంది, ఆశ వర్కలర్లు విద్యార్థులతో కలసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు శైలజ, మంగమ్మ, ఎల్లిశ్వరి, పద్మ, జ్యోతి, అరుణ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి


విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

వేములపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం వేములపల్లి మండలంలోని శెట్టిపాలెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు దాత చల్లబొట్ల మాధవరెడ్డి టీవీ, నోట్ బుక్స్ అందించగా వాటిని ఎమ్మెల్యే విద్యార్థులకు పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులతోపాటు ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన, మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందిస్తున్నారని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఎంతో మంది నేడు గొప్ప స్థాయిలో ఉన్నారన్నారు. అనంతరం సమీపంలోని అంగన్‌వాడీ సెంటర్‌ను సందర్శించి చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించి వారిని పాఠశాల విద్యకు సంసిద్ధులను చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీనాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్, మండల పార్టీ అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి, మాజీ ఎంపీపీ పుట్టల సునీత, మాజీ ఎంపీటీసీ పల్లా వీరయ్య, ప్రధానోపాధ్యాయులు రమేష్, లక్ష్మణ్‌నాయక్, నాయకులు బుసిరెడ్డి వెంకట్‌రెడ్డి, పల్లా వెంకన్న, సోమమ్మ, బొంత పుల్లయ్య, సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చేదాకా అండగా ఉంటా


పెద్దవూర : తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే భగత్

పెద్దవూర : బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చి హద్దులను గుర్తించి వారికి న్యాయం జరిగేవరకూ వారి వెంటే ఉంటానని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. సోమవారం మండలంలోని పోతునూరు గ్రామానికి చెందిన దళితులకు ఇచ్చిన ఇళ్ల పట్టాలను వెంటనే ఇవ్వాలని లబ్ధిదారులతో కలిసి తహసీల్దార్ సరోజకు వినతిపత్రం అందించారు. మండలంలోని పోతునూరు గ్రామ శివారులోని 190 సర్వే నంబర్‌లో లేఅవుట్ చేసి 58 మంది నిరుపేద దళితులకు ఇళ్ల పట్టాలు ఇచ్చినట్లు తెలిపారు. సీఎం ఆదేశాల మేరకు వాటిని కలెక్టర్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసినట్లు తెలిపారు. కాని వాటికి నంబరింగ్ వేయాలని వారినుంచి ఇళ్ల పట్టాలను లాక్కున్నారని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ ముగియడంతో హద్దులను ఏర్పాటు చేసి నంబరింగ్ వేసి తమ పట్టాలను ఇవ్వాలని మూడు వారాలుగా అధికారుల చుట్టూ బాధితులు తిరుగుతున్నా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పనులు జరగాలంటే స్థానిక కాంగ్రెస్ నాయకుడిని కలవాలని సాక్షాత్తు అధికారులు చెప్పటం సిగ్గు చేటన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన ఇళ్ల పట్టాలు చెల్లవని అంటున్నారని, పట్టాలు చేతికి ఇచ్చాక అవి చెల్లవు అని చెప్పటానికి ఎవరికి అధికారం లేదని పేర్కొన్నారు. వృద్ధి చేశానన్నారు. పేద దళితులకు ఇళ్ల పట్టాల విషయంలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగే వరకు వారి వెంటే ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జటావత్ రవినాయక్, నాయకులు మెండె సైదులు, రమావత్ రవినాయక్, రావుల శ్రీను, చెన్ను వెంకట్‌రెడ్డి, పాల్తీ శంకర్, హరి, శ్రీనివాసచారి, శశిధర్‌రెడ్డి, వెంకటయ్య, ఎర్ర చంద్రయ్య, బాష, సీతారాం, రాజు తదితరులు పాల్గొన్నారు.

'వేములపల్లి హాస్టల్‌కు మేము వెళ్లం'


వేములపల్లి మోడల్ పాఠశాల వద్ద ధర్నా చేస్తున్న విద్యార్థినులు

వేములపల్లి : మాడుగులపల్లి కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థినులను వేములపల్లి మోడల్ స్కూల్‌ను హాస్టల్‌కు తరలించే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలంటూ మోడల్ పాఠశాల విద్యార్థినులు సోమవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినులు మాట్లాడుతూ వేములపల్లి మోడల్ స్కూల్ హాస్టల్‌లో వంద మంది విద్యార్థినుల పరిమితితో అదే కళాశాలలో చదివే విద్యార్థులకు మాత్రమే అవకాశం ఉందని, ఉన్న విద్యార్థినులకే హాస్టల్‌లో సరిపడా వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పుడు మాడుగులపల్లి కేజీబీవీ విద్యార్థినులను వేముపల్లి హాస్టల్‌కు తీసుకొచ్చి విద్యార్థినులను మరింత ఇబ్బందులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వెంటనే ఆ ఆలోచనను అధికారులు మానుకోవాలన్నారు. హాస్టలోని ఒక్కో గదిలో 35మంది విద్యార్థినుల వరకు ఉంచే ప్రయత్నాలను వెంటనే మానుకోవాలన్నారు. ఈ విషయం తెలుసుకున్న డీసీడీఓ సరిత, ఎంఈఓ బాలాజీనాయక్‌లు ఆందోళన చేస్తున్న విద్యార్థినుల వద్దకు వచ్చి విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించి పూర్తిస్థాయి వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థినులు ఆందోళన విరమించారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేలకు వినతి


మిర్యాలగూడ : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు


దేవరకొండ : ఎమ్మెల్యే బాలునాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

మిర్యాలగూడ : రాష్ట్రంలో అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర నాయకుడు డబ్బికార్ మల్లేష్, జిల్లా సహాయ కార్యదర్శి మల్లు గౌతంరెడ్డిలు అన్నారు. సోమవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి అంగన్‌వాడీ టీచర్లతో కలిసి వినతిపత్రం అందజేసి వారు మాట్లాడారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26వేలు అందించాలని, జీఓనంబర్ 10ను రద్దు చేయాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ అందించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అంగన్‌వాడీలకు వర్తింపజేయాలన్నారు. స్పందించిన ఎమ్మెల్యే రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బొందు పార్వతి, బెజ్జం నాగమణి, స్వరాజ్యం, రహీదాబేగం, విజయ, రాధాబాయి, వసీమాబేగం, లక్ష్మీ, నాగమ్మ, చంద్రకళ, జ్యోతి పాల్గొన్నారు.

దేవరకొండ : చింతపల్లి అంగన్‌వాడీ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ హెల్పర్లు, వర్కర్లు సోమవారం దేవరకొండలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే బాలునాయక్‌ను కలిసి సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వినతిపత్రం అందజేశారు. జీఓ నంబర్ 10ని రద్దు చేసి అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల రిటైర్మెంట్, బెనిఫిట్స్‌ను పెంచుతూ కొత్త జీఓ జారీ చేయాలని కోరారు. అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వడంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలని వారు వినతిపత్రంలో కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు వెంకటయ్య, లక్ష్మీ, వెంకటమ్మ, పద్మ, సునీత, జానకి, యాదమ్మ, పాల్గొన్నారు.

ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా జానకిరెడ్డి

నాగార్జునసాగర్ : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా నందికొండ హిల్‌కాలనీకి చెందిన జానకిరెడ్డిని నియమించారు. ఈ మేరకు ఆదివారం ఆమెకు హైదరాబాద్‌లో రాష్ట్ర కమిటీ చైర్మన్ చీమశ్రీనివాస్ నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం విస్తృతికి పాటుపడుతూ వారి సంక్షేమం కోసం కృషిచేస్తానని తెలిపారు. నియామకమైన జానకిరెడ్డిని సాగర్‌లోని ఉద్యమకారులు అభినందించారు.


నియామక పత్రం అందుకుంటున్న జానకిరెడ్డి

సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్‌గా శౌరీ

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా నాగర్‌కర్నూల్ నుంచి బదిలీపై వచ్చిన శౌరి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సోమవారం విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది ప్రిన్సిపాల్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధికి 'మహిళా శక్తి'

మిర్యాలగూడ : రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికై చేపట్టిన మహిళా శక్తి కార్యక్రమం అమలుకు సంఘాలను రూపొందించడానికి సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ శేషగిరిశర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా శక్తి కార్యక్రమం ద్వారా సోషల్ మొబిలైజేషన్ ఏర్పాటు చేయనున్నందున కొత్త సంఘాలను ఏర్పాటు చేసేందుకు గాను సభ్యులను గుర్తించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం కృష్ణమూర్తి, ఝాన్సీ, సీసీలు హైమావతి, నాగేంద్రమ్మ, బిచ్చమ్మ, అన్నపూర్ణ, రాజేష్ పాల్గొన్నారు.

శిథిలావస్థలో ఉన్న భవనాలు కూల్చివేత


శిథిలావస్థలో ఉన్న ఇంటిని కూల్చివేస్తున్న మున్సిపల్ అధికారులు

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలో శిథిలావస్థలో ఉన్న భవనాలు, ఇళ్లు, రోడ్లను ఆక్రమించుకొని నిర్మాణాలను చేసిన వాటిని మున్సిపల్ అధికారులు సోమవారం కూల్చివేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో శిథిలావస్థలో ఉన్న భవనాలు, ఇళ్లకు ఇప్పటి వరకు 25మంది నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ముందుగా శిథిలావస్థలో ఉన్న వాటిని తొలగించుకోవాలని చెప్పిన వారి నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో కూల్చివేత కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీఓ సోమయ్య, టీపీఎస్ అక్బర్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి కృషి


మిర్యాలగూడ : ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

మిర్యాలగూడ : ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రజలు అందజేస్తున్న దరఖాస్తులను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు ఎంపీడీఓ శేషగిరిశర్మ అన్నారు. సోమవారం మిర్యాలగూడ ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. సీజనల్ వ్యాదులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

హాలియా : అనుముల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 11 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ సుజాత తెలిపారు. ప్రజావాణిలో వివిధ సమస్యలపై దరఖాస్తులు రాగా వాటిలో 10దరఖాస్తులను అధికారులు వెంటనే వాటిని పరిష్కరించారు. రెవెన్యూ సమస్యకు సంబంధించి ఒక దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ, తహసిల్దార్ జయశ్రీ, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఉమ్మడి పెద్దఅడిశర్లపల్లి మండలంలో 31 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి 27దరఖాస్తులు రాగా రెవెన్యూ శాఖకు సంబంధించి 4వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మల్లేశ్వర్‌రావు, ఎంపీడీఓ చంద్రమౌళి, తహసీల్దార్‌లు శ్రీనివాస్‌రావు, శ్రీదేవి పాల్గొన్నారు.

చింతపల్లి : మండల కేంద్రంలో సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ గ్రామాల ప్రజలు పలు సమస్యలపై వినతులను అందజేశారు. విద్యుత్ బిల్లులు, వృద్ధాప్య, వితంతు, ధరణి, రేషన్‌కార్డులు, ఆధార్ కార్డులు తదితర సమస్యలపై వినతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుజాత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 34 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ రాంరెడ్డి తెలిపారు. 10 దరఖాస్తులు రెవెన్యూ విభాగానికి, 24 దరఖాస్తులు ఎంపీడీఓ విభాగానికి వచ్చినట్లు తెలిపారు.

నిడమనూరు: ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆరు దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ వెంకటేశం తెలిపారు. వచ్చిన దరఖాస్తులను పరిస్కరించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలుబాలునాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పెద్దవూర : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మండలం నుంచి 14 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ హఫీజ్ తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయానికి సంబంధించినవి ఒకటి వృద్ధాప్య పింఛన్, రెండు జీరో కరెంట్, రెవెన్యూకు సంబంధించిన 10, ఐసీడీఎస్ ఒక, దరఖాస్తు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

డిండి : ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి సాధ్యమైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని ఎంపీడీఓ డానియల్ సంబంధితాధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల మండలాధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్‌ఎస్

పెద్దవూర : పెద్దవూర : బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ముధావత్ శివాజీనాయక్‌కు బీఆర్‌ఎస్ పార్టీ క్రియాశీలక సభ్యత్వం ఉన్నట్లు తెలిపారు. దీంతో పార్టీ తరుపున మంజూరైన ఇన్సూరెన్సు రూ.2లక్షల చెక్కు మృతుడి కుటుంబ సభ్యులకు ఆయన అందజేశారు. అదేవిధంగా మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఎండీ హైమద్‌అలీ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జటావత్ రవినాయక్, నాయకులు మెండె సైదులు, రమావత్ రవినాయక్, హరినాయక్, శశిధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాసచారి, సాంభయ్య, నరేష్, వినోద్ పాల్గొన్నారు.

గుండెపోటుతో గురుకుల పీఈటీ మృతి


షేక్ జావిద్

గుర్రంపోడు: మండలంలోని పిట్టలగూడెం గ్రామంలో గల మైనార్టీ గురుకుల కళాశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న షేక్ జావిద్(29) సోమవారం గుండెపోటుతో మృతిచెందాడు. సాయంత్రం విద్యార్థులతో ముచ్చటిస్తూ అకస్మాత్తుగా కుప్పకూలిన అతడు తనకు శ్వాస అందడం లేదని అన్నాడు. సహచర అధ్యాపకులు హుటాహుటిన ఆటోలో గుర్రంపోడుకు తరలించారు. అటు నుంచి 108 వాహనంలో నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లగా.. అప్పటికే అతడు మృతిచెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. జావిద్ మృతి పట్ల ఆర్‌ఎల్‌సీ విష్ణుమూర్తి, ప్రిన్సిపాల్ మహ్మద్ ఫారూఖ్, వార్డెన్ సయ్యద్‌మియా, అధ్యాపకులు సంతాపం వ్యక్తం చేశారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం


ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రులు

గుర్రంపోడు : చిన్న వయస్సులోనే అనారోగ్యం బారిన పడి మృతిచెందిన తమ స్నేహితుడి కుటుంబానికి తోటి మిత్రులు అండగా నిలిచారు. సోమవారం 2005–06 బ్యాచ్ పదోతరగతి పూర్వ విద్యార్థులు తమ మిత్రుడు కట్ట ఇస్తారి ఇటీవల మృతిచెందిగా అతడి కుటుంబ సభ్యులను వారు పరామర్శించి రూ.40వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గోవర్ధన్, యాలాద్రి, అంజి, వేణు, కృష్ణ, సత్యనారాయణ, శేఖర్, నగేష్, సైదులు, రమేష్, శివకృష్ణ, సులోచన, కళావతి, జగతి, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

డిండి: మండల పరిధిలోని ఎర్రారం గ్రామానికి చెందిన లింగిరి అనిల్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం అనిల్ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు రూ.20వేలు మృతుడి తండ్రి వెంకటేశ్వర్లుకు ఆర్థికసాయంగా అందజేశారు.

చందంపేట : నేరెడుగొమ్ము మండలంలోని పెద్ద మునిగల్ గ్రామానికి చెందిన పొట్టిపాక పెద్ద మల్లయ్య గుండెపోటుతో వారం క్రితం మరణించాడు. నిరుపేద కుటుంబం కావడం, గ్రామంలో మేస్త్రి పని చేస్తూ కుటుంబాన్ని పోషించే వాడు. తాపీ మేస్త్రి కార్మిక సంఘం ఆధ్వర్యంలో రూ.20వేలను మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అంజయ్య, శ్రీను, ముత్యాలు, మోహన్ ముత్యాలు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించుకోవాలి

చందంపేట : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ జాలె నర్సింహారెడ్డి తెలిపారు. చందంపేట మండల కేంద్రంలో పార్వతీపుత్ర హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని హై స్కూల్, పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మొక్కలు నాటి మాట్లాడారు. మొక్కలతోనే మానవ మనుగడ ఆధారపడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సతీష్, మల్లయ్య, చందు నాయక్, హరీష్, జనార్దన్, రామకృష్ణ, యుగంధర్, ఇర్ఫాన్, సతీష్, భాస్కర్, పాల్గొన్నారు.

లిఫ్టుల నిర్వహణ ప్రభుత్వమే చేపట్టాలి


లిఫ్టును పరిశీలిస్తున్న జూలకంటి రంగారెడ్డి

వేములపల్లి : సాగర్ ఎడమకాల్వపై ఉన్న లిఫ్టుల నిర్వహణ బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి కోరారు. సోమవారం వేములపల్లి మండల కేంద్రం సమీపంలో ఉన్న ఎల్–14 లిఫ్టును ఆయన పరిశీలించి మాట్లాడారు. సాగర్ ఎడమకాల్వ ఆధునీకరణలో భాగంగా ఎడమకాల్వ వెంట ఉన్న 52 లిఫ్టులకు గాను రూ.200 కోట్లు అవసరం ఉండగా కేవలం రూ.100 కోట్లతోనే ట్రాన్స్‌ఫార్మర్, మోటార్ల మరమ్మతులు చేపట్టారని, సివిల్ పనులు చేపట్టకపోవడంతో ట్రాన్స్‌ఫార్మర్లు, స్టాటర్లు, మోటార్లు మరమ్మతులకు గురయ్యాయని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి లిఫ్టుల నిర్వహణను చేపట్టి ఆపరేటర్లు, హెల్పర్లను నియమించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, శశిధర్‌రెడ్డి, శ్రీనివాస్, మంగారెడ్డి, రాంరెడ్డి, గోవర్ధని, ప్రణీత్‌రెడ్డి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.